శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పునరావాసం కల్పించకుండా ఇళ్లు కూలదోయడం దారుణం



**నెల్లూరు,మార్చి29 ప్రభాతవార్త-విద్య** పునరావాసం కల్పించకుండా పేదల ఇండ్లను ఇష్టం వచ్చిన రీతిలో కూల్చడం దారుణమని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్ధానిక 45వ డివిజన్ శ్రీనివాస అగ్రహారంలో ఇళ్లు కోల్పోయిన బాదితనుల ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రెండురోజుల క్రితం నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఈ ప్రాంతానికి వచ్చి పేదలకు ప్రత్యామ్నాయ నివాస స్ధలాలను ఇచ్చి ఇల్లు కట్టించిన తరువాతే ప్రస్తుత ఇళ్లను తీసి వేయటం జరుగుతుందని తెలిపారన్నారు. హామీ ఇచ్చిన రెండు రోజులకే రాత్రి సమయంలో అధికారులు పేదలకు ఎటువంటి ముందసు_ సమాచాం ఇవ్వకుండా ఇళ్లను జేసీబీలతో నిలువునా కూల దోయటం జరిగిందన్నారు. మాట ఇవ్వటం మడమ తిప్పడం వైకాపా పార్టీకి, అ పార్టీ ఎమె ్మల్యేలకు పరిపాటిగా మారిందన్నారు. తన నగర నియోజకవర్గంలో నానాటికి అనిల్‌కు అసమ్మతి పెరిగిపోతుందని, దీనిని తెలియనట్లు నటించి ఇతర నియోజకవార్గల్లో పర్యటలను చేస్తున్న అనిల్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. మెన్న సాలుచింతల, నిన్న కిసాన్ నగర్, నేడు శ్రీనివాస అగ్రహారం ప్రాంతాల్లో పేదలకు మాట ఇచ్చి అనిల్ మెసగించారని ఆవేదన వ్యక్తంచేశారు. రాత్రి పూట నిభందలకు విర్దుంగా ఇళ్లను కూల్చడం దారుణమని ఇందుకు పూనుకున్న అధికారులకు రానున్న రోజుల్లో సరైన శిక్ష పడనుందన్నారు. బాధితులకు తక్షనం పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులక న్యాయం జరిగేవరకు అండగా జనసేన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌గౌడ్, షాజహాన్, శరవణ, మౌనీశ్, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## జలదంకి సబ్‌పోస్టాఫీసును తనిఖీచేసిన అసిస్టెంట్ డైరెక్టర్



**జలదంకి,మార్చి29,ప్రభాతవార్తః** జలదంకి సబ్‌పోస్టాఫీసును బుధవారం ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ గోపరాజు సతీష్ ఆకస్మిక తనిఖీచేశారు.ఈసందర్భంగ రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును ఆరాతీశారు.నేరుగ ఖాతాదారులతో మాట్లాడిన ఆయన అందుతున్న సేవలగూర్చి అడిగి తెలుసుకున్నారు. మరింత మరుగైన సేవలను అందించేందుకు కృషిచేస్తామని చెప్పారు.తఫాలాశాఖ చేపట్టిన చిన్నమొత్తాలపొదుపు,సీనియర్ సిటిజన్‌ఖాతా,కిసాన్ వాకాస్‌పత్ర తదితర పదకాలతో వడ్డీరెట్లు పెంచిన వైనాన్ని వివరించారు.వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వీటిపై గ్రామీణ ప్రజలకు అవగాహనకల్పించేందుకు సిబ్బంది మేళాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.అంతేకాకుండ పోస్టాఫీసులో ఓపన్‌చేసిన ప్రతిసేవింగ్ అకౌంటుకు ఎ.టి.ఎం సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.అలాగే ఆదార్ సేవలనుకూడా అందిస్తున్నామన్నారు.ఇందులో భాగంగ చిరునామ మార్పు,మొబైల్ నంబర్ మార్పు,నూతన ఎన్‌రోల్‌మెంట్ చేసుకొనే సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.ఆయన వెంట సర్కిల్ కార్యాలయ అసిస్టెంటు సూపర్‌నెంట్,ఇన్‌స్పెక్టర్‌లు వున్నారు.

## లక్షల రూపాయల మద్యం గోప్యంగా పారబోయడంలో ఆంతర్యమేమిటి?



**కోవూరు మార్చి 29ప్రభాతవార్త** 2018 నుండి కోవూరు ఎస్ఇబి పరిధిలో నమోదు అయిన 67 కేసులకు సంబందించిన లక్షలలో మద్యాన్ని బుధవారం కోవూరు ఎస్ఇబి అధికారులు సమీపంలో ఉన ్న కోవూరు కలుజు వద్ద పారబోశారు.అందులో5550 బీరుసీసాలు,1617 మద్యసీసాలు వీటి విలువ సుమారు లక్ష్యలలో ఉంటుందని అంచనా వివిద కేసులలో పట్టుబడిన ఈ మద్యం సీసాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోవూరు చెరువు సమీపంలో పారబోయడం జరిగిందని సెబ్ సిఐ చెప్పడం గమనార్హం.

## ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాలి



**నెల్లూరు మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, ప్రముఖ సినీనటుడు, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి.తారకరామారావుకి ప్రభుత్వం భారతరత్నను ఇచ్చే వరకు పోరాడతామని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మా తెలుగుతల్లి గీతంలో ఆవిర్భావ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ తాళ్లపాక.రమేష్‌రెడ్డి పార్టీ ఆవిర్భాం సమయంలో జరిగిన ఆనాటి సంఘటనలను ఆయన నెమరు వేసుకున్నారు. అబ్దుల్ అజీజ్ ఆధ్యర్యంలో ఎన్టీఆర్‌కి భారతరత్న వచ్చే వరకు పోరాడాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్‌అజీజ్, కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడుతూ భారతదేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు వచ్చినా, వాటి మనుగడ సాగలేదని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదం 41ఏళ్లనాడు ఎన్టీఆర్ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఆడబిడ్డకు ఆస్థిలో సమాన హక్కు, పేదరిక నిర్మూలనలో భాగంగా కూడు, గుడ్డ, ఇల్లు లాంటి ఎన్నో సంస్కరణలను తొలిసారిగా ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వ్యక్తి ఎన్టీఆర్ ఆయన సంస్కరణలే నేడు దేశవ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. దేశానికి వెనుముకగా నిలిచిన రైతు కోసం రూ.50లకే హర్సు పవర్ విద్యుత్తును అందించిన ఘనత రామారావుదన్నారు. పార్టీ స్థాపించిన కేవలం 9నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనుడన్నారు. ఎన్టీఆర్ కేవలం సినిమా హీరో కాదని నిజమైన హీరోన్నారు.

రాబోయే రోజుల్లో నందమూరి.తారకరామారావు ఇచ్చిన స్పూర్తితో అందరం కలిసికట్టుగా పనిచేసి టీడీపీ అధికారంలోకి తీసుకురావాలని, చంద్రబాబునాయుడుని సీఎం చేయాలన్నారు. ఢిల్లీ పీఠాన్ని, దేశంలో ఆనాడు పాతకు పోయి తిరుగులేని వ్యక్తి అయిన ఇందిరాగాంధీని సైతం గడగడలాడించిన తెలుగుజాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని అన్నారు. అనంతరం పార్టీలో సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ.విజేతరెడ్డి, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, తాళ్ళపాక.అనూరాధ, సాబిర్‌ఖాన్, పనబాక.భూలక్ష్మి, పిట్టి.సత్యనాగేశ్వరరావు, మేకల.నరేంద్రరెడ్డి, మన్నెం.పెంచలనాయుడు, కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, మొయినుద్దీన్, కంటే.సాయిబాబా, కువ్వారపు.బాలాజీ, కనపర్తి.గంగాధర్, ఖాదర్‌బాష, మామిడాల.మధు, ఆర్‌కేటి.శేషయ్య, పావురాళ్ళ.రమేష్ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగనపల్లి అటవీప్రాంతంలో గుర్తుతెలియని మృతదేహం


**మర్రిపాడు, మార్చి29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెల్లూరు-కడప సరిహద్దు సింగనపల్లి అటవీప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు ఫారెస్ట్ సిబ్బంది గుర్తించారు. ఈమేరకు మర్రిపాడు పోలీసులకు వారు సమాచారం అందించారు. మర్రిపాడు ఎస్ఐ పి.విశ్వనాధరెడ్డి ఎఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డిలు తమ సిబ్బందితో కలసి సంఘటనా స్ధలానికి వెళ్ళి మృతదేహాన్ని పరిశీలించారు. ఈమేరకు మ ృతుడు బద్వేల్ మండలం నందిపల్లి గ్రామానికి చెందిన మన్నెం బలరామిరెడ్డి(74) గా కనుగొన్నారు. మృతుడికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో జీవితంపై విరక్తి కలిగి తనవెంట గుళికలు తెచ్చుకొని ఈ అటవీప్రాంతంలో బలవన్మరణం చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర స్ధాయి అధికారులతో సమావేశం



**నెల్లూరు అర్బన్, మార్చి29, ప్రభాతవార్త** శ్రీ వెంకటేశ్వర కస్తూరిభా కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రణాళికశాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్ధాయి అధికారులతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సి న చర్యలు మరియు స్పందనపై బుధవారం వర్క్‌షాపును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికశాఖ కార ్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ ధనిక,పేదల మధ్య తీవ్రస్థాయిలో ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఐక్యరాజ్యసమితి 2016-2030మిలీనియం సమీకృత అభివృద్ధి ప్రణాళిక సద్ధం చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా పేదరికం,ఆకలి నివారిచం ఆరోగ్యం,నాణ్యమైన విద్య,పరిశుభ్రమైన త్రాగునీరు అందించడం వంటి అంశాలతో కూడిన లక్షా ్యల సాధనకు ప్రపంచ వ్యాప్తంగా 8అంశాలు,18లక్ష్యాలు,56సూచికలుతో ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు.సుస్థిర అభివృద్ధి లక్షా ్యల సాధనకు పేదరికం ప్రధాన అడ్డంకిగా మారిందని యూనిసేఫ్ గుర్తించి,అందుకు అనుగుణంగా పలు ప్రతిపాదనలతో కూడి సూచికలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.ఏ పని ఎవరికోసం చేస్తున్నాం,ఎందుకోసం చేస్తున్నాం అని ఆత్మావలోకనం చేసుకోవాలని,నిజమైన అభివృద్ధికోసం పని చేస్తున్న అవకాశం వచ్చినందుకు అదృష్టంగా భావించి ఇష్టంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు.ముందుగా ఎస్‌డిజి లక్షా ్యలను ఎందుకు పెట్టవలసి వచ్చింది,వాటి ఉద్దేశ్యాలను పూర్తిగా అర్ధం చేసుకోవాలని అన్నారు.దుర్భర పేదరికం,ఆకలి పాలదోలడం,ప్రాధమిక విద్య, లింగసమానత్వం,పిల్లల్లో పౌష్టిక విలువలు,శిశు మరణాలు, గర్భిణీ మరణాలు,వ్యాధులు, పర్యావరణ కాలుష్యం,త్రాగునీరు,పరిశ్రమలు,కనీస అవసరాలు తీర్చడం,అవినీతికి తావులేకుండా చూడడం,సమన్యాయం,సమానత్వం,తదితర అంశాలను అధ్యయనం చ ఏసి వాటిని సమర్ధవంతంగా రూపుమాపడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అమలుకు కృషి చేయాలని పేర్కొనడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మానవ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుచున్నదని,చేపట్టిన సంక్షేమ పథకాలు, పనులు,వాటికి అనుగుణంగా వాటి వివరాలు ప్రతిబింబించడంపై క్షేత్రస్ధాయి అధికారులు దృష్టి పెట్టాలని విజయకుమార్ స్పష్టం చేశారు. ప్రకృతిని పరిరక్షిస్తూ,అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే సుస్థిర అభివృద్ధి సాధ్యం అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి మరింత సరళీకృతం చేసే విధానంలో 20ప్రాధాన్యత సూచికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించడం జరిగిందన్నారు. వాటిలో ఆరు ఆరోగ్య,రెండు స్త్రీ శిశుసంక్షేమ,నాలుగు విద్య,ఒకటి పురపాలక,ఇదు హోం,ఒకటి పంచాయతీ రాజ్, ఒకటి వ్యవసాయశాఖకి చెందినవి ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ స్పందన పేరును నిర్ధారించడం జరిగిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పనితీరును స్పందన కార్యక్రమం అద్ధం పట్టేలా పనిచేయాలన్నారు.ప్రజల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిష్కరానికి సంబంధించి సమయంలో పరిష్కారం,నాణ్యతలో కూడిన పరిష్కారం, సమయపాలన ముఖ్యంమైన అంశాలుగా ఆయన పేర్కొన్నారు.జిల్లాలో అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి నందుకు రెండు జిల్లా కలెక్టర్‌ను,అధికారులను ఈ సందర్భంగా విజయకుమార్ అభినందించారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, నెల్లూరు నగరపాలక సంస్ధ కమీషనర్ హరిత,కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక,అడిషనల్ ఎస్‌పి హిమవతి, కరుణకుమారి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్షేత్రస్ధాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్ధికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**చేజర్ల,మార్చి29ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే వైఎస్ఆర్‌సిపి ధ్యేయమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన చేజర్లలో బుధవారం సాయంత్రం ఆసరా పథకంలో భాగంగా మండలంలోని 500గ్రూపులకు 3కోట్ల 21లక్షల రూపాయలను ఆసరాగా అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా మహిళల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పొదుపు సంఘాలకు 3వ విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని 500గ్రూపులకు ఈ లబ్ధి చేకూరనుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మహిళలను ఆర్థికంగా ఆదుకోవాలన్న ఆలోచనతో ఈ నగదును నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ఈ పథకం వలన మహిళా సాధికారతను సాధించడం ఆర్థికంగా పురోగతి చెందుతారని ఆయన పేర్కొన్నారు. బ్యాంక్ రుణాల ద్వారా మహిళలకు మంజూరైన గొర్రెల యూనిట్‌ను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. సమాజంలో మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిధులను దుర్వినియోగం చేయకుండా ఆర్థికంగా వృద్ధి చెందేందుకు ఖర్చు చేయాలని తద్వారా మహిళలు రాణించాలని వారి కుటుంబాల్లో వెలుగులు నింపేలా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి, జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారథి, వైసిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి,వైసిపి పార్లమెంటరీ ప్రధానకార్యదర్శి పూనూరు రాంమనోహర్‌రెడ్డి, చేజర్ల పిఎసిఎస్ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, తహసిల్దార్ కేవశకృష్ణయ్య, డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్, ఎంపిడిఓ విజయలలిత, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణ,పిఆర్‌ఎఇ జయరామిరెడ్డి, ఇరిగేషన్ ఎఇలు, ఎపిఎం సుజన, పొదుపు సంఘాల మహిళలు, అన్నిశాఖల అధికారులు , మండలంలోని పలు గ్రామాల నాయకులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫ్లోర్‌కర్లింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

**నెల్లూరు,మార్చి29 ప్రభాతవార్త-విద్య** బుధవారం నగరంలోని స్థానిక ఎల్‌ఎల్‌ఎఫ్ పాఠశాలలో నిర్వహించిన 3వ రాష్ట్రస్థాయి ఫ్లోర్ కర్లింగ్ పోటీల ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నగరంలో రాష్ట్రస్థాయి ఫ్లోర్ కర్లింగ్ పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. పోటీల్లో పాలొ ్గనేందుకు నగరానికి విచ్చేసిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమని, ఓడిన వారు రెట్టించిన ఉత్సా హంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. అందరూ క్రీడాస్పూర్తిని ప్రదర్శించాలని కోరారు. రానున్న రోజుల్లో ఈ క్రీడకు మరింతం ప్రాచుర్యం రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారుల క్రీడా వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రాల్లోని దివ్యాంగ పిల్లలకు రూ.53లక్షల నిధుల విడుదల

**నెల్లూ్లరు,మార్చి29 ప్రభాతవార్త-విద్య** జిల్లాలోని భవిత కేంద్రాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు,అలాగే ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివిధ అవసరాల నిమిత్తం ప్రభుత్వం 53లక్షల 13వేల రూపాయల నిధులను విడుదల చేయటం జరిగిందని సమగ్రశిక్ష సహాయ సహిత విద్య కో ఆర్డి ్నేటర్ ఎస్.ధనమ్మ తెలిపారు. బుధవారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడారు. జిల్లాలోని భవిత కేంద్రాల్లో ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో మానసిక పరిపక్వత, వారి అభివృద్ధి, భవిష్యత్ కోసం అవసరమైన అన్నీ చర ్యలు తీసుకోవటం జరిగిందన్నారు. 1నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 1173మంది దివ్యాంగ బాలికలకు ఉపకార వేతనం క్రింద ఒక్కొక్కరికి రూ.2000 చొప్పున 23లక్షల 46వేలను విడుదల చేయటం జరిగిందన్నారు. అలాగే 1నుండి 10వ తరగతి చదువుతున్న ప్రాథమిక, మాధ్యమిక స్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన



375మంది విద్యార్థులకు రవాణా ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి 3000 చొప్పున 11లక్షల 25వేలను, తీవ్ర, అతి తీవ్ర మేధావైకల్యం కలిగి పాఠశాలలకు వెల్లలేని 363మంది ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఎస్కార్ట్ అలవెన్స్ క్రింద ఒక్కొక్కరికి రూ.3000 చొప్పున 10లక్షల 89వేల నిధులు విడుదల అయ్యాయన్నారు. అలాగే జిల్లాలోని కండరాల కదలికలు సమన్వయం లేని పిల్లలు, బుద్ధి మాంద్యం కలిగిన పిల్లల వద్దకు సహితవిద్య రిసోర్సు ఉపాధ్యాయులు వారి వారి ఇంటివద్దకే వెళ్లి విద్యను అందిస్తున్నారన్నారు. అటువంటి గృహ ఆదారిత విద్య సౌకరా ్యన్ని అందుకుంటున్న 251మందికి ఒక్కొక్కరికి రూ.3000 చొప్పున 7లక్షల 53వేల రూపాయలను విడదుల చేయటం జరిగిందని, మెత్తంగా 2162మంది ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం 53,13000వేలను విడుదల చేయటం జరిగిందని ఆమే పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయాన్ని అందుకున్న దివ్యా ంగ పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందాలని

## రామాయపట్నం పోర్టు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**కందుకూరు, మార్చి29, ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీ కరికాల వల్లవన్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీ కెవిఎన్ చక్రధర్‌బాబు,సబ్‌కలెక్టర్ శోభిక, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డితో కలిసి రామాయపట్నం పోర్టు,తెట్టు వద్ద నిర్మిస్తున్న వామానాశ్రయం అభివృద్ధి పనులు,పునరావాస చర్యలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి శ్రీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ



రామాయపట్నం పోర్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని,ప్రధానంగా ఆర్అండ్‌ఆర్ ప్యాకేజీ,పునరావాస కార్యక్రమాలను వేగంగా పూర్తిచేయాలని,అలాగే అటవీ భూములను త్వరగా అన్ని అనుమతులు పూర్తి చేసి పోర్టువారికి అందించాలని అధికారులను ఆదేశించారు.తెట్టు వద్ద నిర్మించనున్న విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణపై చర్చించారు. జిల్లా అటవీశాఖాధికారి చంద్రశేఖర్,ఏపీఐఐసి జెడ్ఎం చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం మారుతిప్రసాద్, సోమశిల ప్రాజెక్టు ఎస్ఇ వెంకటరమణారెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయర్, రామాయపట్నం పోర్టు అభివృద్ధి సంస్థ ఎండీ పి.ప్రతాప్, జిఎం నరసింహారావు,ఏఎస్‌డిఐవి రెడ్డి, ఏపీఎడిఏ సీఈవో నీరజ్, కందుకూరు తహశీల్దార్ సీతారామయ్య,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వేగవంతంగా బుచ్చి మండలంలో గృహనిర్మాణాలు



**బుచ్చి మార్చి 29 ప్రభావార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రూరల్ పరిధిలో,టౌన్ పరిధిలో వేగవంతంగా గృహనిర్మాణాలు జరుగుతాన్నాయని జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో కితాబు ఇచ్చారు. రెండు చోట్ల ఇంతవరకు 70 శాతం పూర్తి అయ్యాయి.కట్టుబడిపాళెం,కోదండరామస్వామి దేవస్థానం వెనుక బుచ్చిరెడ్డి పాలెం నగరపాలక పంచాయితీలో గృహనిర్మాణాలు జరుగుతున్నాయి.లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నగదుతోపాటు లబ్దిదారులు మరికొంత నగదు వెచ్చించి కాంట్రాక్ట్ పద్ధతిలో గృహనిర్మాణాలు చేస్తున్నారు. ఈ గృహనిర్మాణాలు మూడు చోట్ల సుమారు 12 వంద ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి.ఈ కాలనీలకు సంబంది మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ఈ సందర్బంగా కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, హౌసింగ్ ఏఇ గౌస్ మొహుద్దీన్ త్వరలోనే మాట్లాడుతు జిల్లా అధికారుల ఆదేశానుసారం,కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహాయసహకారాలతో త్వరలోనే గృహనిర్మాణాలు పూర్తి అవుతాయని వారు పేర్కొన్నారు.అతిత్వరలో విద్యుత్ లైన్లు,త్రాగునీటి వసతి కల్పించనున్నట్లు వారు తెలిపారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఎన్టీఆర్



**కావలి రూరల్, మార్చి 29 ప్రభాతవార్త** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి వారి జీవితాలలో వెలుగులు నింపింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కావలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలోని సెంటర్‌లో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలేపాటి సుబ్బానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాల వేసి జోహార్ ఎన్టీఆర్, అమర్‌రహే ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాలేపాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నేతలు ఉప్పాల వెంకట్రావు, కోసూరి వెంకటేశ్వర్లు, వాయిల శీనుబాబు, సోమయ్యగారి రమణ, పెనుబాపల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెబ్ నిర్వహించిన వేలం పాటలో 13 వాహనాలకు 3.78 లక్షలు



**కావలి, మార్చి 29 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 13 వాహనాలకు బుధవారం వేలం పాటలు నిర్వహించారు. 13 వాహనాలకు సంబంధించి 3 లక్షల 78 వేల రూపాయలు వేలం పాట ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు కావలి సెబ్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 13 వాహనాలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధర లక్షా 73 వేల రూపాయలు మాత్రమేనన్నారు. వేలం పాట ద్వారా 3 లక్షల 78 వేల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా 119 శాతం అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. నెల్లూరు జిల్లా ఎన్స్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో కావలి సెబ్ స్టేషన్ ఆవరణలో రెండు ఆటోలు, 11 ద్విచక్రవాహనాలకు వేలం పాట నిర్వహించడం జరిగిందన్నారు. పలువురు ఈ పాటలో పాల్గొని వాహనాలు దక్కించుకున్నారని తెలిపారు.

## ప్రతి పేద వాడికి కూడు,గూడు, గుడ్డ కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్



**కావలి,మార్చి 29 ప్రభాతవార్త** ప్రతి పేదవాడికి కూడు,గూడు,గుడ్డ కల్పించాలన్న నినాదంతో నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించి అట్టడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని బుధవారం మాలేపాటి నాయకత్వంలో ఘనంగా జరిగాయి. భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని పూలమాలలు,గజమాలలతో ముంచెత్తారు. జోహార్ ఎన్టీఆర్, అమర్‌రహే ఎన్టీఆర్ అన్న నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారం చేపట్టి ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని రాజకీయాలలో అన్న ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారన్నారు. ఎన్టీఆర్ ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు. ప్రతి ఒక్కరు ఇదే ఉత్సాహంతో 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి ఒక్క టిడిపి పార్టీ కుటుంబ సభ్యులకు 41వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షల్ని మాలేపాటి తెలిపారు. ఈ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపినేతలు గుత్తికొండకిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొగ్గవపు శ్రీనివాసరావు, తటవర్తి వాసు, నేరెళ్ళ జ్వాలా సుబ్రమణ్యం, ఎస్.కె.మస్తాన్, కాకి ప్రసాద్, కల్లయ్య, దేవకుమార్ మాదిగ, తదితర టిడిపి నాయకులు, కార్య కర్తలు, మహిళలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## పిఎం కిసాన్‌కు ఇకెవైసి తప్పనిసరి



**అనంతసాగరం, మార్చి29ప్రభాతవార్త:** పిఎం కిసాన్ కు ఈకెవైసి తప్పనిసరి అని మండల వ్యవసాయాధికారి కె.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని వ్యవసాయ కార్యాలయంఒ బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో సుమారు 750మందికి పైగా రైతులు పిఎం కిసాన్‌కు ఈకెవైసిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆధార్‌కార్డ్ అప్‌డేట్ , ఆధార్‌కార్డును పొలం కి లింక్ చేసుకొనకపోవడం తదితర కారణాల వలన పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైతులు ఈనెల 31వ తేదీలోపు పిఎం కిసాన్‌కు సంబంధించి ఈకెవైసి చేసుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షంలో ఏప్రిల్ నెలలో పిఎం కిసాన్14వ విడత నగదు జమకావనిఇఆయన తెలిపారు. మండలంలోని రైతులు సమీప రైతు భరోసా కేంద్రాల్లో మీ సేవా కేంద్రాల్లో మండల వ్యవసాయకేంద్రాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

## బడుగు వర్గాల వెన్నుదన్నుగా నిలిచిన టిడిపి



**గుడ్లూరు, మార్చి29, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్‌కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు,కార్యకర్తలుహాజరైయ్యారు.పార్టీ జెండాను ఎగరవేసి అభిమానాన్ని చాటుకున్నారు.సీనియర్ నేతలు ఈ కార్యక్రమానికి హాజరై పార్టీ ఆవిర్భావం గురించి వివరించారు.2024లో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసేందుకుప్రతి టిడిపి కార్యకర్త నిత్యం కష్టపడాలని కోరారు.ఎట్టి పరిస్థితుల్లో కందుకూరులో తెలుగుదేశం పార్టీ గెలవాలని వారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకులు



**కందుకూరు, మార్చి29, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికి 41సంవత్సరాలు కావడంతో ఆ పార్టీ నేతలు ఘనంగా ఆవిర్భావి దినోత్సవవేడుకలు నిర్వహించారు.ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టిడిపి కార్యాలయంలో బుధవారం వేడుకలు నిర్వహించారు .ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళ్ళు అర్పించారు.పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అబి. వృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ఫలాలను మొదటిసారిగా అందించింది ఎన్‌టిఆర్ ప్రభుత్వమేనని నేతలు వివరించారు.రాజకీయంగా వెనుకబడిన వర్గాలను ప్రోత్సహించి అవకాశాలు కల్పించిన ఘనత తెలుగు దేశందేనని చెప్పారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధగ్రామాలకు చెందిన పార్టీ కార్య కర్తలు,నేతలు,అభిమానులు హాజరైయ్యారు.

**రూరల్ మండలంలో......**కందుకూరు మండలం పందలపాడులో టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి సమక్షంలో కేక్ కట్‌చేసి ఆవిర్భావదినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వర్ల సురేష్, మహేంద్రబాబు,కిషోర్,బ్రహ్మయ్య,కోటయ్య,దావీద్,బ్రహ్మనాయుడు,ప్రకాశం,ఇజ్రాయిల్,ఆ గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం నాయకులు హాజరైయ్యారు.

## లారీలను సీజ్ చేసిన రవాణాశాఖ అధికారులు



**కందుకూరు, మార్చి29, ప్రభాతవార్త** రవాణాశాఖ అధికారులు తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు చూపించని లారీలను సీజ్ చేశారు.బుధవారంవేకువజామున కందుకూరు పట్టణంలో రవాణాశాఖ అధికారి షెక్.ఎండి రఫీ,ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా పట్టణంలో వెళ్తున్న తమిళనాడుకు చెందిన రెండు కంటైనర్లను తనిఖీ చేశారు.అడిగిన పత్రాలను చూపించలేదు.దీంతో వాహనాలను సీజ్ చేయడం జరిగింది.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన టిడిపి నేతలు

**కందుకూరు, మార్చి29, ప్రభాతవార్త** హైదరాబాద్‌లో బుధవారం తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు,మాజీఎమ్మెల్యే దివి శివరాం,పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్,గొట్టిపాటి హరికృష్ణ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.సాయంత్రం నాంపల్లి ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైయ్యారు.

## రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



**నెల్లూరు మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** జగన్ పరిపాలనతో రాష్ట్రం నిర్వీర్యం అయిపోయిందని, తిరిగి అభివృద్ధిలోకి రావాలంటే అది టీడీపీ చంద్రబాబునాయుడే సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు అన్నారు. బుధవారం నగరంలోని నర్తకి సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుబ్బారావు గజమాలతో ఎన్టీఆర్ విగ్రహాన్ని అలంకరించారు. ఈ సంద్భంగా భారీ కేకును కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ధర్మవరం.గణేష్‌కుమార్, కప్పిర.శ్రీనివాసులు, బాలకృష్ణచౌదరి, కంచి.మల్లిఖార్జునరెడ్డి, కేసీ.భాస్కర్, వజ్రావతమ్మ, ఖజాన.బ్రహ్మయ్య, కే.రాజ, సీమకుర్తి. వెంకటేశ్వర్లు, చంద్ర, మన్నారుస్వామి, సుధా, పి.ప్రసాద్, మౌలానా అబ్దుల్ ఆజాద్, హఫీజ్, షేక్.బాబు, సాదన.సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరులో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుక



**పొదలకూరు మార్చి 29 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలో టిడిపి 41 వ ఆవిర్భావదినోత్సవాన్ని బుధవారం పార్టీనాయకులు ఘనంగా నిర్వహించారు.మండలంలో నలుమూలల నుండి టిడిపి అభిమానులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.పొదలకూరు మండల టిడిపి అద్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు పట్టణ అద్యక్షులు బొద్దులూరు మల్లికార్జుననాయుడు ఆద్వర్యంలో తెలుగుదేశం జెండాను పాత బస్టాండ్ ఆవరణంలో ఎగురవేశారు.మిటాయిలు పంచిపెట్టారు.ఈ సందర్బంగా మస్తాన్‌బాబు ,మల్లికార్జుననాయుడు సంయుక్తంగా మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌కి ఆధునిక రాష్ట్రంగా నిలబడేందుకు తెలుగుదేశం వేసిన బలమైన పునాదులే కారణమని అన్నారు.ఎన్‌టిఆర్ గురించి కొనియాడారు.చంద్రబాబునాయకత్వంలో పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపినాయకులు నీలం సుందరరామిరెడ్డి, బాసర్కరెడ్డి, అమర్తలూరు చెంచయ్య,పొట్టి సుధాకర్,పినెన్నల ప్రభాకర్,సందీప్,జమీర్‌భాషా, పాల్గోన్నారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

**మనుబోలు, మార్చి29, ప్రభాతవార్త:** మనుబోలు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇంటర్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.ఈనెల 15తేదీన పరీక్షలు వెంకటాచలం సెంటర్‌లో మొదలైన సంగతి తెలిసిందే మొత్తం 117 మంది పరీక్షలు వ్రాశారు.మొదటి సంవత్సర ఇంటర్‌లో 58మంది,రెండవ సంవత్సర ఇంటర్‌మీడియట్‌లో 59మంది పరీక్షలు వ్రాశారు.తమ కాలేజి విద్యార్ధులు వెంకటాచలం సెంటర్‌కువెళ్ళి బాగా పరీక్షలు వ్రాశారని మంచి మార్కులతో ఉత్తీర్ణులౌతారని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఆశాభావం వ్యక్తంచేశారు.

## టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సైదాపురం మార్చి 29 ప్రభాతవార్త మండలకేంద్రమైన సైదాపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలో పార్టీ 41 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా మండల నాయకులు మాట్లాడుతు వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మండల పార్టీ అద్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో 41 సంవత్సరాల క్రితం ఇదే రోజున అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్దాపించి దేశ చరిత్రలోనే 9 నెలలో పార్టీని నడిపి ఒక ఉద్యమంలా అధికారంలోకి తీసుకొని రావడం జరిగిందని వారు కొనియాడారు.ఈకార్యక్రమంలో నలమారు వెంకటేశ్వర్లురెడ్డి,దశయ్యనాయుడు,నరసరాజు, వరిగుండ సురేంద్ర,కోటయ్యనాయుడు,కందాటి దయాకర్‌రెడ్డి ఆవుల కోటేశ్వరరావు, రాజశేఖర్‌రాజు,కృష్ణంరాజు,వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి సీనియర్ నేతల్ని సత్కరించిన మాలేపాటి



**కావలి, మార్చి 29 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి టిడిపి కార్యాలయంలో బుధవారం టిడిపి సీనియర్ నేతల్ని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నేతలు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఎస్.కె.మస్తాన్, ప్రాసప్రవీణ అన్నదాత మణి, నేరెళ్ల జ్వాలా సుబ్రమణ్యం, మొగిలి కల్లయ్య, మండవ వెంకట్రావు, తదితర నేతల్ని దుశ్శాలువాలతో, పూలమాలలతో మాలేపాటి ఘనంగా సత్కరించి స్వీట్ బాక్సులు అందజేశారు. ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షల్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల బెదిరింపుల వల్లె ఆత్మహత్యకు పాల్పడిన వెంకటేశ్వర్లు



**కావలి, మార్చి 29 ప్రభాతవార్త** వైసిపి నాయకుల బెదిరింపులు, దౌర్జన్యాల వల్లె రావి వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకున్నాడని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి ఏరియా వైద్యశాలలో కొండబిట్రగుంట గ్రామానికి చెందిన రావి వెంకటేశ్వర్లు మృతదేహాన్ని బుధవారం మాలేపాటి సందర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. కొండబిట్రగుంట, పాతబిట్రగుంట ప్రాంతాల నుంచి వచ్చిన గ్రామస్తుల్ని ఓదార్చారు. ఈ సందర్బంగా మాలేపాటి మాట్లాడారు. పొలంలో పచ్చిగడ్డి విషయంపై జరిగిన సంఘటనలో వైసిపి నేతల బెదిరింపులకు భయపడి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారన్నారు. అక్రమ కేసులు బనాయించి అమాయకులైన ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వైసిపి నాయకులకు ప్రజలే బుద్ధిచెబుతారని హెచ్చరికలు చేశారు. వైసిపి ఆగడాల్ని ఇకసాగనివ్వమని మాలేపాటి హెచ్చరించారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కలువాయి మార్చి 29ప్రభాతవార్త** తెలుగుదేశం పార్ట 41 వ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను కలువాయిలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలోబుధవారం పార్టీ నాయకుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకును కట్ చేసి అందరికి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా సీనియర్ పార్టీ కార్యకర్తలకు సన్మానం చేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు,వెంకటగిరి నియోజకవర్గ నాయకులు గడ్డం కిషోర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు జగదల్‌నాయుడు,చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి,టౌన్ అద్యక్షులు చిల్లుకూరి ప్రసాద్, మండల ఎస్‌సిసెల్ అద్యక్షులు సూరి పోగు నరసింహులు, సీనియర్‌నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

## తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వింజమూరు ,మార్చి29ప్రభాతవార్త:**వింజమూరు పట్టణంలోని పాతబస్టాండు సెంటర్‌లో తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండు సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ టిడిపి ఆత్మగౌరవం కలిగిన పార్టీ అని, పార్టీ ఏర్పాటుతో ఆనాడు ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశమన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయఢంకా మ్రోగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, నాయకులు దంతులూరి వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, గణపం సుదర్శన్‌రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, నూతలపాటి జయలక్ష్మి, సి.ఎం.ఖాజావలి, ఏగినేని శ్రీనివాసులునాయుడు, మహబూబ్‌బాషా, పెద్దేటి చెన్నయ్య, ఎరుకలనాయుడు, పి.మాల్యాద్రినాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లు, మంచాల శ్రీనివాసులునాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు , కె.చెన్నకృష్ణయ్య, గూడూరు రామచంద్రారెడ్డి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**గుండెమడకలలో...** గుండెమడకల గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను తెచ్చి కట్‌చేసి పంచిపెట్టారు. టిడిపి సీనియర్ నాయకులు గాలి రామ్మోహన్‌నాయుడు, యువనాయకులు ఉదయభాస్కర్‌రెడ్డి, చెరుకూరి సురేష్ ,కరణం రమేష్, కుంకు ప్రభాకర్, టిడిపి నాయకులుపాల్గొన్నారు.

**చంద్రపడియలో....**చంద్రపడియ గ్రామలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వింజమూరు, చంద్రపడియ యూనిట్ ఇన్‌చార్జ్ లు గురజాల వాసు, పాములపాటి మాల్యాద్రిలు గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేసి కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. వేమూరి పెదమస్తానయ్య, ఏనుగంటి నాగేశ్వరరావ్, సాంబయ్య, తిరుపతయ్య, రాజా , చినవెంకటయ్య, మహేష్, రమేష్, ఏగినేని నాగేశ్వరరావ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లా పెద్ద హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్ష పదవికి పసుపులేటి రాజీనామా



**బిట్రగుంట, మార్చి 29 ప్రభాతవార్త** బోగోలు మండల బిజెపి అధ్యక్ష పదవికి బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్ సోద రుడు పసుపులేటి వెంకటేశ్వర్లు బుధవారం రాజీనామా చేశారు. ఈ మే రకు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తన రాజీనామా లేఖను జిల్లా అ ధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్‌కు పంపినట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్షుడుగా పనిచేశానని అనివార్య కారణాల వల్ల పార్టీకి సమయం కేటాయించక లేకపోవడంతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాగా బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్‌రావు కూడా బిజెపిని వీడే అవకాశం వుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆయన స్వగృహం చెంచులక్ష్మీపురంలో బుధవారం అనుచరులతో సంప్రదిస్తున్నట్లు సమాచారం. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరి కీలక పాత్ర పోషించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది.

## బోగోలులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బిట్రగుంట, మార్చి 29 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో బుధవారం టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి సీనియర్ నేతలైన బత్తుల రామయ్య, గనిపినేని చంద్రమౌళి, మస్తాన్‌బీ, నాటకరాణి శీనయ్యలను సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లేళ్ళపల్లి సుధీర్‌బాబు, బడుగు వెంకయ్య, కాంద్ర రఘురామయ్యానాయుడు, కోటా వెంకారెడ్డి, ఇందుపూరు తిరుపతిరెడ్డి, ఎర్రం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో దళితులు, గిరిజనులకు ప్రాణరక్షణ కరవు





**బిట్రగుంట, మార్చి 29 ప్రభాతవార్త** రాష్ట్రంలోని నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో దళితులు, గిరిజనులకు ప్రాణ రక్షణ కరవైందని వారిపై హత్యలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి విమర్శించారు. బోగోలులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం జగనన్న దళిత, గిరిజనులను బ్రతకనివ్వన్న ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత ఉద్యోగులకు కూడా ఈ ప్రభుత్వంలో రక్షణ కరవైందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేస్తున్న అచ్చెన్నను అగ్రవర్ణాలకు చెందిన ఉద్యోగులు 9 రోజుల పాటు హింసలకు గురిచేసి అన్నమయ్య జిల్లాలో హత్య చేశారన్నారు. గతంలో డాక్టర్ సుధాకర్, జడ్జి రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లాలో ప్రసాద్, చీరాలలో కిరణ్‌కుమార్ ఇదే విధంగా హత్య చేయబడ్డారన్నారు. ముసునూరులో దుగ్గిరాల కరుణాకర్, కడనూతలలో హర్ష వీరి వేధింపులు తట్టుకోలేక విషం తీసుకొని ఒకరు ప్రాణాలు కోల్పోయారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ తన వాహన డ్రైవర్‌ని నిలువునా చంపి డోర్ డెలివరీ చేసిన సంఘటన కూడా జరగడం చాలా బాధ కరమన్నారు. ఇకనైనా దళిత, గిరిజనులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర, ఆత్మకూరు గోపాల్, సాదు ప్రసాద్, బత్తిన ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకంపై సోషల్ ఆడిట్




**బిట్రగుంట, మార్చి 29 ప్రభాతవార్త** బోగోలు మండలంలో 16 గ్రామ పంచాయతీలలో గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ నెల 21 నుండి 28వ తేది వరకు ఆయా గ్రామ పంచాయతీలలో జరిగిన ఆడిట్‌పై బహిరంగ చర్చ నిర్వహించి సంబంధిత ఉన్నతాధికారుల సమక్షంలో నివేదిక తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివోతో పాటు ఎన్‌ఆర్ఇజిఎస్ సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఇవోపిఆర్‌డి ఆధ్వర్యంలో తనిఖీలు



**బిట్రగుంట, మార్చి 29 ప్రభాతవార్త** బోగోలు మండల ఇవోపిఆర్‌డి శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం ఏనుగులబావి, తాళ్ళూరు సచివాలయాలలో తనిఖీలు నిర్వహించారు. ఏనుగులబావిలో పంచాయతీ రికార్డుల పరిశీలన, తాళ్ళూరులో ఆధార్ మెగా క్యాంప్ తనిఖీ చేపట్టారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి




**కోవూరు, మార్చి29పభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ ప్రాంగణంలో గురువారం చేపట్టనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేలా యువత సహకరించాలని పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని దృష్టిలో పెట్టుకుని రెడ్‌క్రాస్ సహకారంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యువత , స్వచ్ఛంద సంస్థలు, రైతులు సహకరించి ఈ క్యాంపును విజయవంతం చేసేందుకు పూర్తిస్థాయిలో తమవంతుగా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సొసైటీ సీఈవో గోవర్ధన్, డైరెక్టర్లు ఏ. ప్రసాద్, జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**జలదంకి, మార్చి29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని జలదంకిలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. స్తానిక పార్టీకార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి ఆద్వర్యంలో జండాను ఆవిష్కరించారు. జోహార్ ఎన్.టి.ఆర్, జై చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి, జై బొల్లినేని రామారావు వంటి నినాదాలతో ఆప్రాంతం మారుమ్రోగింది. కేక్‌ను కట్‌చేసి ఒకరి కొకరు తినిపించుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ఆపార్టీ రైతు అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి మాల్యాద్రి, నేతలు కంచర్ల వినోద్ మదిరెడ్డి సుబ్బారెడ్డి, పచ్చా పెంచలనాయుడు, గుర్రం ప్రవీణ్, చామదల కృష్ణారెడ్డి, తిరుమలరెడ్డి, సురే శేషారెడ్డి, ఎస్.సి సెల్ అధ్యక్షుడు ఏగూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే ధ్యేయం...ప్రజాసంక్షేమమే అక్ష్యం



**నెల్లూరు టౌన్, మార్చి29, ప్రభాతవార్త:** ప్రజాసేవే ద్యేయంగ ప్రజా సంక్షేమమే అక్ష్యంగ నవనిర్మాణసేన ముందడుగులు వేస్తుందని ఆసంస్త వ్యవస్తాపక రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళూరు రాము, జిల్లా అధ్యక్షులు ఆర్గాట్ కుమార్ సంయుక్తంగ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని నవనిర్మాణసేన రాష్ట్ర కార్యాలయంలో బుధవారం తాళ్ళూరు రాము జన్మదిన వేడుకలు ఘనంగ నిర్వహించారు. ఈసందర్భంగ నవనిర్మాణసేన కార్యాల యంలోను ఆర్ ఆర్ క్యాటరింగ్‌నందు కేక్ కట్‌చేసి సంబరాలుజరుపుకున్నారు. నోవ, బ్లడ్‌బ్యాంక్‌నుందు రక్తదాన శిభిరం నిర్వహించారు. నగరంలోని గాందీబొమ్మ వద్దనున్న స్వంతంత్ర గాందీపార్కునందు పేదలకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు. రాము, కుమార్ మాట్లాడుతు బహుజనులకు రాజ్యాదికారం సాధించే వరకు అలుపెరగని పోరాటం చేస్తామనిఅన్నారు. ఈకార్యక్రమంలో నవనిర్మాణసేన మహిళలు, యువకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, విద్యార్ధులు, అభిమానులు పాల్గొని రాముకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ సీనియర్లకు ఘన సన్మానం



కోవూరు, మార్చి29పభాతవార్త : కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నూతన సాంప్రదాయానికి తెర తీశారు. కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసిన కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలను శాలువాతో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు స్వీకరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. రానున్న ఎన్నికలను పురస్కరించుకుని ప్రతి కార్యకర్త ఒక వీర సైనికడిలా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ సంఘాలు ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాల్లో గీతాంజలి ముందంజ




**కోవూరు, మార్చి29పభాతవార్త** : కళాశాలలో విద్యార్థులు కేవలం చదువే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతూ తమ కళాశాల ఎల్లవేళలా ముందంజలో ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్ కమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా బుధవారం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నేత్ర , దంత పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ గీతాంజలి కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఇటువంటి సామాజిక ప్రయోజనం కోసం మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు విద్యార్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, కళాశాల ఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్, పాఠశాల అసిస్టెంట్ హెడ్‌మాస్టర్ డాక్టర్ ఎస్కే ఆలీ, గ్రామ రెవెన్యూ అధికారి రమణమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారుచేసుకోవాలి



**కోవూరు, మార్చి29పభాతవార్త :** గ్రామాల్లో పారిశుధ్యాన్ని ఘననీయంగా మెరుగుపరచుకుని స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కావలి డీఎల్‌పీవో ఎస్ ఆదినారాయణరావు అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలోని చెత్త నుంచి సంపద కేంద్రం ప్రాంగణంలో బుధవారం బుచ్చి, కోవూరు మండలాలకు సంబంధించిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త రూపంలో సేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తడి చెత్త ద్వారా వర్మీకంపోస్టును తయారు చేసుకుని రైతులకు విక్రయించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పంచాయతీల ఆదాయాన్ని పెంచుకునేలా సంబంధిత గ్రామ సర్పంచ్‌లు తగు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు కూడా పారిశుధ్యం విషయంలో పంచాయతీకి సహకరించి గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు సహకరించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అనంతరం చెత్త నుంచి సంపద కేంంద్రంలో ఏ విధంగా వర్మీకంపోస్టు తయారు చేసుకోవచ్చో రిసోర్స్ పర్సన్‌లు శ్రీదేవి, మధుసూదన్‌రెడ్డిలు వారికి ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. ప్రమీలమ్మ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, తదితరులు పలు సూచనలు చేశారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోవూరు, మార్చి29పభాతవార్త :** కోవూరులోని తెలుగుదేశం పార్టీ కారానయలయంలో 41వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరానపటు చేసిన సమావేశంలో కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం మహిళల హక్కుల కోసం ప్రపంచ పటంలో తెలుగోడి కీర్తి ప్రతిష్టలను చాటి చెప్పిన ఏకైక నాయకుడు దివంగత నేత ఎన్టీఆర్ అన్నారు. అటువంటి మహనీయుడు స్థాపించిన పార్టీ ప్రస్తుతం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతిక అభివృద్ధి సాధించి విద్య , ఉపాధి అవకాశాలు కల్పించేలా ముందుకు సాగుతున్నారన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీని విమర్శించడం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమా ర్‌రెడ్డికి తగదన్నారు. కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేయడమే ఆయన పరమావదిగా పెట్టుకున్నారన్నారు. ఐదు సార్లు బీ ఫారం ఇచ్చి, 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఒకసారి మంత్రిని చేసిన పార్టీని ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఆయన అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని హితవు పలికారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి 41వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, అమరేంద్రరెడ్డి, ఎంవీ శేషయ్య, సీహెచ్ శ్రీనివాసులు, వీరేంద్రనాథ్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు కృష్ణచైతన్య, బాలరవి, వెంకటేశ్వర్లు, సూరిశెట్టి శ్రీనివాసులు, ఇమామ్ బాషా, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు ఎన్. ప్రభాకర్‌రెడ్డి, బి. విజయ్‌కుమార్, డి. విజయ్‌బాబు, రవీంద్రరెడ్డి, పి. మధుసూదన్‌రావు, వెంకటరమణమ్మ, శ్యామ్, హరి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో బలవర్ధకమైన పౌష్టికాహారాలు



**కోవూరు, మార్చి29పభాతవార్త :** పూర్వ ప్రాథమిక విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు , గర్భవతులకు, బాలింతలకు బలవర్ధకమైన పౌష్టికాహారాలు అందజేస్తున్నారని, వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిప్రసన్న తెలిపారు. కోవూరు మండలం పాటూరు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు బాలింతలకు చిరుధాన్యాలు, పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో లభించే పాలు, గుడ్లు, ఆకుకూరల్లో బలవర్ధకమైన పౌష్టికాహారాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా చిరుధాన్యాల్లో సైతం మంచి పౌష్టికాహార పోషకాలు ఉన్నాయని, వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాటూరు పంచాయతీ సర్పంచ్ బైనా శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. తల్లిదండ్రులు ఈ కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాటూరు గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు మధురెడ్డితో పాటు గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ , ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## వైఎస్సార్ భీమా పంపిణీ



కోవూరు, మార్చి29పభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు 1వ సచివాలయ పరిధిలో ఇటీవల రోడునడ ప్రమాదంలో మరణించిన ఊకోటి మాధవి నామిని అయిన ఊకోటి వెంకటేష్‌కు వైఎస్సార్ భీమా తక్షణ సహాయం కింద 10 వేల రూపాయల నగదును ఎంపీటీసీ కళ్యాణి, ఎంపీడీవో శ్రీహరి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, వెల్‌ఫేర్ అసిస్టెంట్లు ఉన్నారు.

## కొండబిట్రగుంటలో వ్యక్తి ఆత్మహత్యపై కేసు నమోదు

**బిట్రగుంట, మార్చి 29 ప్రభాతవార్త** బోగోలు మండలం బిట్రగుంట పంచాయతీలోని కొండబిట్రగుంటలో రావి వెంకటేశ్వర్లు(51) మంగళవారం ఆత్మహత్య చేసుకున్న ఉదంతంపై మృతుడి భార్య రావి శేషమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బిట్రగుంట స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు. గ్రామంలో ఓ వర్గం విభేదాల కారణంగా తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని బావిలో నుంచి వెలికితీసి శవపరీక్షకు పంపి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## 41 కేజిల కేకుతో టిడిపి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



ఉదయగిరి మార్చి 29 ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలోని బస్టాండ్‌సెంటర్‌లో టిడిపి శ్రేణులు తెలుగుదేశం పార్టీ 41 ఆవిర్బావ దినోత్సవం కార్యక్రమాన్ని 41 కేజిల బారి కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్ మండల అద్యక్షులు చింతనబోయిన బయ్యన్న ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా చెంచలబాబుయాదవ్ మాట్లాడుతు ప్రతి పేదవాడికి కూడు, గుడ్డ అనే నినాదంతో నాడు అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీని స్దాపించి అట్ట అడుగు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎన్‌టిఆర్ ఆశయసాదనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తు పార్టీని 2024లో చంద్రబాబునాయకత్వంలో అధికారంలోకి తీసుకొని రావడానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి 41 వ ఆవిర్బావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్టేట్ మైనార్టీ నేత షేక్ రియాజ్, బొజ్జా నరసింహులు, శ్రీనివాసులు, మహభాషా, ఓబుల్‌రెడ్డి, వెంకటస్వామి, నల్లిపోగు రాజా, బ్రహ్మారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, రమణయ్య, సందాని, అంబటిమస్తాన్, జల్సా, శివకృష్ణా, లాయర్‌రామారావు, కాకి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గోన్నారు.

## నేను మంత్రి పదవి ఇవ్వలేదని ఎప్పుడు బాధపడలేదు

### నేను చనిపోయినా... నాబిడ్డకూడా జగన్‌మోహన్‌రెడ్డితోనే

### - ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త నేను మంత్రి పదవి ఇవ్వలేదని ఎప్పుడు బాధపడలేదు.....జగన్‌మోహన్‌రెడ్డి రెడ్లకన్నా.....బిసి, ఎస్‌సి ఎస్‌టి, మైనార్టీలకే క్యాబినెట్‌లోప్రాధన్యత ఇచ్చారని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. పెనుబల్లిలోని ఆర్‌బికె భవనం, కోటి రూపాయాలతో వేసిన తారురోడ్డు ప్రారంభించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు మాది జమీందారి కుటుంబం అయినా మేము జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మ పెట్టుకొనే గెలిచామని అన్నారు. చంద్రబాబునాయుడు మైండ్ గేమ్ ఆడుతునాన్నడని విమర్శించారు. 40 మంది ఎమ్మేల్యే టచ్‌లో ఉన్నారని చెబుతున్న చంద్రబాబునాయుడు దమ్ముంటే వారి పేర్లు బయట పెట్టాలని సవాల్ విసిరారు. కొంతమంది చెత్తనా కొడుకులు నాపైన సోషల్ మీడియాలో పార్టీ మారుతున్నానని ప్రచారం చేశారు వారికి బుద్ధి వుందా అని ఆవేశ భరితంగా మాట్లాడారు. తప్పుడు ప్రచారాలతో చంద్రబాబు ఏమి చేయలేడని ఆయన విమర్శించారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నార సంవత్సరంలో లక్షా 95 వేల కోట్లు సంక్షేమపధకాలకు ఇచ్చారని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో బటన్ నొక్కితే లబ్దిదారుల అకౌంట్ డబ్బులు పడుతున్నాయి. అదే మా పార్టీకి శ్రీరామరక్ష అని తెలిపారు. వైసిపి పార్టీలో విజయమ్మ మొదటి ఎమ్మేల్యే, రెండో ఎమ్మేల్యే నేను. నెత్తిన రాసివుంటే మంత్రి పదవి వస్తుంది. జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నో సమస్యలు అర్ధం చేసుకోవాలని అన్నారు. కోవూరులో నాకు టికెట్ ఇవ్వకపోయినా, ఆయన ఎవ్వర్ని పెట్టినా గెలిపించి తీసుకొని వెళతానని చెప్పారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 58 వేల 6 వందల గడపలు గడగడపకు కార్యక్రమంలో తిరిగినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, జొన్నవాడ దేవస్దానం ట్రస్టు బోర్డు మెంబర్ రఘురామయ్య, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు, వైసిసి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మేల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్ని ఆప్యాయతగా పలకరిస్తు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ వైసిపి యువజన విభాగ అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి రోహిణ్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ దొద్దం రెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఎఎంసి చైర్మెన్, పచిపాల రాధాకృష్ణారెడ్డి, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, ఇందుకూరుపేట నాయకులు కళ్యాణ్‌రెడ్డి, మావూలూరు శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పెన్నాదెల్దామాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, మాజీ వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, నాయకులు డాక్టర్ అల్లాబక్ష, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, చీర్ల ప్రసాద్, రాచూరు సత్యనారాయణ, పంచాయితీ రాజ్ ఎఇ శ్రీనివాసులురెడ్డి, పంచాయితీరాజ్ ప్రత్యేక ఎఇ మల్లికార్జున, దామరమడుగు ట్రాన్స్‌కో ఎఇ, ఆర్‌డబ్ల్యూఎఇ, పంచాయితీ సెక్రటరీ శ్వేత, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## చిరుధాన్యాలతో పరిపూర్ణమైన ఆరోగ్యం



కలువాయి మార్చి 29 ప్రభాతవార్త కుల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ రాజేశ్వరమ్మ ఆద్వర్యంలో తోపుగుంట ఎస్‌సి అంగన్‌వాడీకేంద్రంలోబుధవారం పోషణపక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాలింతలకు, తల్లులకు బాలా మృంతం అందజేశారు. గర్బవతులు చిరుధాన్యాల ద్వారా ఏవిధంగా ఆహారం తీసుకోవాలి సూచించారు. రాగులలో కాలుష్యంఅధికంగా ఉంటుందని కనుక గర్బవతులు బాలింతలు రాగిజావ, రాగిరొట్టెలు, జొన్న రొట్టెలు, మొలకెత్తిన విత్తనాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ సూచించారు. ఈకార్యక్రమంలో పాల్గోన్న గర్బవతులకు, తల్లులకు వైఎస్‌ఆర్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్బవతులు, తల్లులు పాల్గోన్నారు.

## బాలుడిని పరామర్శించిన మాలేపాటి



కావలి రూరల్, మార్చి 29 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ పొట్లూరు గ్రామానికి చెందిన అప్పనగిరి విజయ్‌కు చెందిన మూడు సంవత్సరాల కుమారుడుకు లివర్ ప్లాంటేషన్ చేయాల్సిన అవసరం వుందని వైద్యులు సూచించడంతో బుధవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి నివాసానికి వెళ్లి బాలుడిని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా వుంటానని ధైర్యం చెప్పారు. కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, నాయకులు ఉప్పాల మాలకొండయ్య, పులి రమేష్‌యాదవ్, మాజీ కాపు సోమయ్య, పిన్ని వీరయ్య, అప్పనగిరి పరమేశ్వరరావు, పరిశుద్దరావు, అప్పాడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కారణజన్ముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు



కావలి రూరల్, మార్చి 29 ప్రభాతవార్త తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన కారణజన్ముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ప్రజా వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 41వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కావలిలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో బుధవారం డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన 9 నెలల్లో అఖండ విజయం సాధించి అధికారాన్ని పొందడం జరిగిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన పేదల నేస్తం ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలన్నారు. ఇటీవల గెలిచిన ఎమ్మెల్సీ స్థానాలు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వానికి శుభసూచికమన్నారు. ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా పాటుపడాలన్నారు. నాలాంటి వారికి ఎంతోమందికి రాజకీయ భవిష్యత్ ఇచ్చిన ఒక దృవతార ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె.మస్తాన్, వైద్యశాల పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగ టి.డి.పి ఆవిర్బావ దినోత్సవం



వరికుంటపాడు, మార్చి29, ప్రభాతవార్తః తెలుగుప్రజల ఆత్మగౌరవాన్ని భారతావని నలుమూలలా చాటి చెప్పాలన్న ఎన్.టి.ఆర్ దృడసంకల్పంనుంచి తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించిందని మండల టి.డి.పి కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు అన్నారు. బుధవారం స్తానిక బస్టాండ్ సెంటర్‌లో తెలుగుదేశంపార్టీ 41వ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత టి.డి.పి జండాను ఆవిష్కరించి కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తంచేశారు. అలాగే జడదేవిగ్రామంలో టి.డి.పినేతలు గుర్రం గోపి, కామేపల్లి శ్రీనివాసుల ఆద్వర్యంలో ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి తెలుగుదేశంపార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అందరికి స్వీట్లు పంచిపెట్టి ఎన్.టి.ఆర్, చంద్రబాబునాయుడులు పార్టీకిచేసిన సేవలను కొనియాడారు.

## తూతూ మంత్రంగా సర్వసభ్యసమావేశం



సీతారామపురం మార్చి 29 ప్రభాతవార్త సీతారామపురం మండ లంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి చింతరెడ్డి పద్మావతి అద్యక్షతన జరిగిన మండలసర్వసభ్య సమా వేశం తుసుమనిపించింది. భారీ పోలీస్ పర్యవేణలో జరిపిన సర్వ సభ్యసమావేశం చప్పగా సాగింది. కనీసం కిందస్దాయి అధికారులకు ప్రజాప్రతినిదులకు ఇతర సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా సమావేశాన్ని ఏర్పాటు చేయడం సమావేశానికి ముఖ్యమైన మండలస్దాయి అధికారులు హాజరుకాకపోవడం చర్చీన్యాంశం అయింది. మండల పరిషత్ కార్యాలయ ఎఒ వెంకటేశ్వరరావు సమావేశాన్ని ప్రారంభించారు. మండలంలో జరిగిన అభివృద్ది పనులు చేపట్టాల్సిన పనుల గురించి చర్చలు జరగకుండానే సమావేశం ముగిసింది. కనీసం మండలంలో జరిగిన పనులు ఖర్చుఅయిన నిధుల గురించి చర్చించడానికి అధికారులు లేకపోవడం వలన సమావేశాన్ని మరోకరోజు ఏర్పాటు చేయాలని పి.సి అల్లూరు రాజు డిమాండ్ చేశారు. మండలంలో జరుగుతున్న అవినీతి సభ్యులు ప్రశ్నిస్తారనే భయంతో ముందస్తు సమాచారం ఇవ్వలేదని అధికారులు హాజరు కాలేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయినప్పటికి సమావేశాన్ని తూతూ మంత్రంగా కొనసాగించి ముగించారు. జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నేలటూరు సారమ్మ, కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు పిసి అల్లూరు రాజు, తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, చప్పిడి వెంకటమ్మ, దుగ్గిరెడ్డి లక్ష్మీకాంతమ్మ, ఐదర్‌వలీ సర్పంచ్‌లు పాల్గోన్నారు

## బీమా చెక్కు అందచేసిన మేనేజర్

వలేటివారిపాలెం మార్చి 29, ప్రభాతవార్త చుండి గ్రామానికి చెందిన చెంచు లక్ష్మీనరసింహం సతీమణి నరసమ్మకు ప్రధానమంత్రి సురక్ష భీమా పధకం ద్వారా రూ.2లక్షలు చెక్కును స్దానిక ఎస్‌బీఐ మేనేజర్ నరేష్‌బాబు మంగళవారం అందచేశారు. చిరువ్యాపారంతో జీవనం సాగించే లక్ష్మీనరసింహం రూ.12లతో ప్రధానమంత్రి సురక్షబీమా పధకంలో చేరినట్లు మేనేజర్ తెలిపారు. దీంతో ఆయన మామిడికాయలవ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో మృతిచెందగా ఈ భీమాసొమ్మును మృతుని బార్య నరసమ్మకు అందచేసినట్లు మేనేజర్ తెలిపారు. కుటుంబాన్ని ఆదుకొనే ఈ పధకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ మేనేజర్ సుబ్బారావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సీనియర్లను సన్మానించిన దినేష్‌రెడ్డి



బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త టిడిపి ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్చి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సీనియర్‌నాయకులను ఘనంగా సన్మానించారు. జిల్లారైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్బంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతు దివంగత స్వర్గీయ నందమూరి తారకరామారావు స్దాపించిన టిడిపికి ఒక చరిత్ర ఉందని ప్రశంసించారు. క్రమశిక్షణకు మారు పేరు టిడిపి అని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, వింజంరామానాయుడు, బండ్లకొండయ్య, జూగుంట పురుషోత్తమ్, మైనార్టీనాయకులు ఖాదర్‌భాషా, పలువురు టిడిపి నాయకులున్నారు.

## ఆడిటింగ్ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న జడ్‌పిటిసి



సీతారామపురం మార్చి 29 ప్రభాతవార్త సీతారామపురం మండలంలోని ఎన్‌ఆర్‌జిఎస్ కార్యాలయం నందు ఆడిటింగ్ జరుగుతున్నందున జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి ఎపిఒ సుభాషిణితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారిగా14 పంచాయితీలలో అధికారులు లబ్దిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## విశ్వోదయ 10వ తరగతిలో ప్రతిభ చాటిచెప్పిన విద్యార్థులకు బహుమతులు



కావలి, మార్చి 29 ప్రభాతవార్త కావలి పట్టణంలోని డాక్టర్ లక్ష్మీకృష్ణారావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల 64వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 10వ తరగతిలో ప్రతిభను చాటిచెప్పిన విద్యార్థులకు బుధవారం పాఠశాల ఆవరణలో రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన సతీమణి బీద మంజులమ్మ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 10వ తరగతిలో పాఠశాల స్థాయిలో మొదటి స్థానం పొందిన టి.హర్షవర్ధన్‌కు 7 వేలు, రెండవ స్థానం పొందిన డి.శివశంకర్‌కు 3 వేల రూపాయలు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సి.సుధాకర్, ఎస్.కె.ఖాదర్‌బాషా, గోళ్ళ మురళిలు పాల్గొన్నారు. ముఖ్యఅతిధులుగా వై.విజయశంకర్‌రెడ్డి, వి.మధుసూదన్‌రావు, దొడ్ల మనోహర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ద్వారకానాధ్‌చౌదరిలు పాల్గొన్నారు. ఏప్రిల్ 3వ తేది నుండి జరిగే పబ్లిక్ పరీక్షలలో ఇష్టపడి కష్టపడి బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు బీద మస్తాన్‌రావు సందేశాన్ని పంపారు.

## ఘనంగా టి.డి.పి ఆవిర్భావదినోత్సవం




మనుబోలు, మార్చి29, ప్రభాతవార్తః స్తానిక వీరభద్రదేవాలయంవద్ద బుధవారం ఉదయం తెలుగుదేశంపార్టీ ఆవిర్భావదినోత్సవం జరుపుకున్నారు. ఆపార్టీ తిరుపతిపార్లమెంట్ కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆద్వర్యంలో 41వ ఆవిర్భావదినోత్సవం పురష్కరించుకొని పార్టీ జెండాను ఎగురవేశారు. తెలుగుదేశంపార్టీ జిందాబాద్‌వ్యవస్తాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు ఆమరహై అంటూ నాయకులు కార్యకర్తలు నినాదాలు ఇచ్చారు. ఈసందర్భంగా రాష్ట్ర రైతు కార్యదర్శి రావిపాటికిరణ్‌కుమార్ మాట్లాడుతు 1983వ సంవత్సరంలో డాక్టర్ నందమూరి తారకరామారావు పార్టీని స్తాపించి ముఖ్యమంత్రి అయి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన మహనీయుడని కొనియాడారు. మాండలిక వ్యవస్తను రద్దుచేసి మండల వ్యవస్తను ప్రవేశపెట్టి తెలుగుగంగ ప్రాజెక్టుని నియమించిన రైతు బాంధవుడని కొనియాడారు. ఈకార్యక్ర మంలో పార్టీ నాయకులు పి.రామిరెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి, కలికి రమేష్‌రెడ్డి, నరగర్ల వెంకయ్య, రావుల అంకయ్య, చింతల వెంకటేశ్వర్లు కలికి సుధీర్‌రెడ్డి, కన్నా సుబ్బయ్య, మస్తాన్, రవి, పడవల ప్రసాద్, పునోద్ పాల్గొన్నారు.

## జగన్ వెంటే నా నడక - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



చేజర్ల, మార్చి29ప్రభాతవార్త: ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెనకే తమ ప్రయాణం సా గుతుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. చేజర్ల మండలం ఆదూరుపల్లిలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదూరుపల్లికి వచ్చిన ఆయనకు చేజర్ల జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్ధసారధి ఆధ్వర్యంలో గజమాలను క్రేన్‌సహాయంతో వేసి స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఇల్లిల్లు తిరిగి మూడున్నర ఏళ్ళకాలంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఎవరికి ఏమేర లబ్ధికలిగిందో అన్న వివరాలను ధృవీకరిస్తూ సంబంధిత పుస్తకాలను వారికి అందజేశారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందు బా టులో ఉంటానన్నారు. సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. క్లస్టర్ల వారీగా వాలంటీర్లు లబ్ధిదారుల సమస్యలను, ప్రభుత్వం నుండి వారికి చేకూరి లబ్ధిని వివరించారు. శాఖలవారీగా అధికారులు హాజరయ్యారు. అనంతరం ఆయన విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబూతూ 2024లో తాను ఆత్మకూరు శాసనసభ్యుడిగానే పోటీ చేస్తున్నానన్నారు. జగన్మోహన్‌రెడ్డిని వీడి తాము టిడిపిలో చేరుతున్నట్లు వచ్చిన పుకార్లను కొట్టిపారవేశారు. ఎవరో కావాలని చేస్తున్న దుష్ప్రచారాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదనా న్నరు. ముఖ్యమంత్రి జగనో మ్నరెడ్డితో తమకెంతో సఖ్యత ఉందని, పార్టీని వీడబోమని మరోసారి స్పష్టం చేశారు. గ్రామస్తులు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈకా ర్యక్రమంలో ఎం పిడిఒ ఎన్.విజయలలిత, తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణయ్య, డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్, ఎస్ఐ మరిడినాయుడు, ఎపిఎం సుజన, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వై.సుబ్బరత్నమ్మ, సురేఖ, అన్ని శాఖల అధికారులు, మండల వైసిపి కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేలూరు తిరుపతినాయుడు, వైసిపి పార్లమెంటరీ ప్రతినిధి పూనూరు రాంమనోహర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ బూదళ్ళ వీరరాఘవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు, బోడిపాడు సర్పంచ్ బోయిళ్ళ బలరామిరెడ్డి, ఆదూరుపల్లి సర్పంచ్ చేవూరు నారా యణమ్మ, పెరుమాళ్ళపాడు ఎంపిటిసిసభ్యులు ఎస్.కె.మస్తాన్, వైసిపి నాయకులు ఉగ్గుమూడి రఘు రామిరెడ్డి, పోలంరెడ్డి చంద్రశే ఖర్‌రెడ్డి, తేళ్ళ శేఖర్‌రెడ్డి, అల్లంపాటి చిరంజీవిరెడ్డి, ఉడతా హాజరత్తయ్య, ఉడతా చిన్న రత్నయ్య, దౌపాటి రవీంద్రనాయుడు, పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, సంగటి రామకృష్ణారెడ్డి, వి.పెంచలరెడ్డి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



ఆత్మకూరు, మార్చి29 ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మండల కేంద్రమైన ఏఎస్‌పేటకు చెందిన కేతుబోయిన సురేష్ తమ కుమారుడు దేవాన్స్ కాక్లియర్ ఇంప్లాంటేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కింద నగదు మంజూరు చేయించాలని ఏఎస్ పేట మండల వైసిపి నాయకుల ద్వారా ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిదృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్ళి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముందస్తు నగదు 5.30లక్షల రూపాయలు మంజూరు చేయించారు. బుధవారం నెల్లూరులోని క్యాంప్ కార్యాలయంలో నగదు మంజూరైనట్లు తెలిపే ఉత్తర్వులను వారికి అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 4.30లక్షల రూపాయల నగదు చెక్కులను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందిన లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అత్తంటివారిపాలెంలో పౌష్టికాహార పక్వాడా



వలేటివారిపాలెం మార్చి 29, ప్రభాతవార్త అంగన్‌వాడీ చి న్నారుల, బాలింతల, గర్భవతుల ఆరోగ్యసంరక్షణే ప్రధాన ద్యేయంగా పనిచేయాలని స్దానిక ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని అత్తంటివారి పాలెం బారతి అంగన్‌వాడీకేంద్రంలో పౌష్టికాహార పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచరు ఎల్ బారతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ -2 పరిధిలోని పలువురు సిబ్బంది పాల్గొన్నారు.